జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 6 | ఏప్రిల్, 2025 | పేజీలు 7



## ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని సాధనకు కృషిచేయాలి



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

బిసీ స్టడీ సర్కిల్ ను సందర్శించి, అభ్యర్థులకు పోటీ పరీక్షలపై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్

4 లో





# నో మినరల్.. అంతా జనరల్..

- సరిగా శుద్ధి చేయని తాగునీరు అమ్మకం
- పేరు మినరల్.. నీరంతా కెమికల్
- ఇక గ్రామాల్లో అయితే నీటి శుద్ధి శూన్యం
- వడబోత నీటికే మినరల్ ముసుగు
- సరైన అనుమతులు ఉండవ్, పరిశుభ్రత అసలే ఉండదు
- మారుమూల గ్రామాల నుంచి నగరాల వరకు ఈ నీళ్లకే అలవాటు పడ్డ జనం
- సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు
- కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం

**కూసుమంచి, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలంలో మినరల్ వాటర్ మాఫియా విచ్చలవిడితనం పెరిగిపోతుంది. ఎక్కడికక్కడ మినరల్ వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. తగిన క్లోరోనేషన్, ఫిల్టర్ ఏషియన్, లేకుండా సాధారణ నీటిని మినరల్ వాటర్ పేరిట విక్రయిస్తూ ప్రజల్ని దోచుకుంటున్నారు. ఈ మాయదారి వ్యాపారాన్ని మామూళ్లకు కక్కుర్తి పడి అధికార యంత్రాంగం సైతం పట్టించుకోకపోవడం ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్న ఆరోపణలు కూసుమంచి మండల కేంద్రంలో తోపాటు వివిధ గ్రామాలలో వెల్లువెత్తుతున్నాయి. నాణ్యత లేని 20 లీటర్ల నీటిని రూ. 15 రూపాయలు, కూల్ క్యాన్ అయితే 20 రూపాయలు, కొన్ని ప్రాంతాల్లో అయితే 30 రూపాయలకు కూడా విక్రయిస్తున్నారు. వాటర్ ప్లాంట్ నిర్వాహకులు జనాలను దోచుకుంటున్నారు. ప్రతిరోజు కూసుమంచి మండలంలో లక్షల రూపాయల మేర నీటి వ్యాపారం కొనసాగుతున్నప్పటికీ

– మిగతా 6లో

# భద్రాద్రికి మహార్దశ


## ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి సీఎం ఆమోదం

- మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్‌గా అప్‌గ్రేడ్
- ఫలించిన మంత్రి తుమ్మల కృషి
- దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్సెస్ కళాశాల
- జాతీయ స్థాయిలో భద్రాద్రి కొత్తగూడేనికి ఖ్యాతి
- సీఎం రేవంత్‌కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మారుస్తున్నట్లు ప్రకటించారు. సీఎం ప్రకటనతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు శ్రమ ఫలించింది. అన్ని సహజ వనరులు మెరుగైన అవకాశాలు ఉన్న మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా అప్ గ్రేడ్ చేయాలని మంత్రి తుమ్మల పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు అందచేసిన విషయం తెలిసిందే. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు

– మిగతా 6లో



# విద్యార్థి సర్వతోముఖ అభివృద్ధికి పాఠశాల పునాదిది



**సత్తుపల్లి, ఏప్రియల్ 5 (ప్రజా జ్యోతి) :** విద్యార్థి దశలో చదువు తోపాటు విభిన్న రంగాలలో రాణించడానికి పాఠశాల పునాదిగా పనిచేస్తుందని గంగారం 15వ బెటాలియన్ దళాధిపతి పెద్దబాబు అన్నారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో 110 విజ్ఞాన శాస్త్ర అంశాలను ప్రధానంగా తీసుకుని 110 మంది విద్యార్థులు 'డూ సంథింగ్' గ్రేట్ పేరిట ప్రదర్శించిన అంశాలు చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ గుర్తింపు పొందాయి. ఈ సందర్భంగా సంస్థ నుండి వచ్చిన ప్రతిభ గుర్తింపు పత్రాలను శనివారం కమాండెంట్ పెద్ద బాబు, అసిస్టెంట్ కమాండెంట్ రంగారెడ్డి లచే 110 మంది విద్యార్థులకు అందచేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా

## పిల్లల్ని సరైన దిశలో ప్రోత్సహించండి
## బెటాలియన్ కమాండెంట్ పెద్దబాబు

వేశంలో కమాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఇక్కడ చదువుతోపాటు వేమన శతకం, భగవద్గీత , చేతిరాత, ప్రముఖ దినాలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు. అనంతరం సహాయ దళాధిపతి రంగారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యక్ష దైవాలు. పిల్లల ముందు గురువులను కించపరచడం మానుకోవాలని, తల్లి దండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు కలిసి విద్యార్థులను సరైన దిశలో ప్రోత్సహిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఏడాది 62 మంది విద్యార్థులతో సైంటిఫిక్ ఫ్యాక్ట్స్ ఎక్స్పురిమెంట్స్ అనే అంశంపై తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించటం జరిగిందన్నారు. ఆ స్ఫూర్తితో ఈ ఏడాది ఛాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కొరకు కృషి జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాయిబాబాపాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కెసిఆర్ టవర్ అడ్డా డ్రైవర్ల సమావేశం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** శనివారం టేకులపల్లి కెసిఆర్ టవర్స్ అడ్డా డ్రైవర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఐఎన్టియుసి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవకుమార్ పటేల్ బి ఆర్ టి యు నగర కార్యదర్శి గుంటి శ్రీను సమక్షంలో అడ్డా ప్రెసిడెంట్ పొదిల నాగరాజు అడ్డా నూతన కార్యవర్గం వైస్ ప్రెసిడెంట్ గా ఎస్కే మస్తాన్ వర్కింగ్ ప్రెసిడెంట్గా గురి రామారావు సహాయ కార్యదర్శిగా దేవరకొండ నాగేశ్వరరావు కోశాధికారిగా ఎన్ దుర్గా సహాయ కోశాధికారిగా పొదిల గోపి అడ్డ గౌరవ అధ్యక్షులుగా ఎస్కే షఫీ తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అనంతరం అడ్డా నియమ నిబంధనలను ప్రకటించడం జరిగింది ఈ సమావేశంలో అడ్డా డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రజా స్వేచ్ఛను కాలరాస్తున్న బిజెపి పాలకులు

## డిసిసి నేత దుర్గాప్రసాద్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** కట్టు బొట్టు తిండి పూజలపై ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్న బిజెపి పాలకుల అప్రజాస్వామిక విధానాలను తిప్పి కొట్టాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజలి మాట్లాడుతూ.. దేశాన్ని 10 ఏళ్ల గా పదేళ్లగా పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామిక పాలన సాగిస్తుంది అన్నారు. బిజెపి విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగరంలో నిర్వహిస్తుంది. ఖమ్మం నగరం 30,31 డివిజన్లోలి కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు నిర్వహించింది.ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీఎ బ్లాక్ అధ్యక్షుడులి, ఖమ్మం 3 టౌన్ ఏరియా కో-ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షతన నిరసన కార్యక్రమాలు జరిగాయి. బొమ్మ ఉదయ్ ఆరవపల్లి శివ లక్ష్మీ ఉపేందర్లి ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి టెంపుల్ నుండి బోసు బొమ్మ సెంటర్ వరకు ర్యాలీలు నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు నేతలు డివిజన్ కేంద్రాలలో సభలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సేవ దళ్ అధ్యక్షుడు గౌస్, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, ఎఎంసీ డైరెక్టర్బోజడ్ల సత్యనారాయణ, ఎస్టీ సేల్ నగర




అధ్యక్షుడు దేవత శంకర్ నాయక్, ఓబీసీ సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు కన్న ప్రసన్న కృష్ణ, గజ్జల వెంకన్న పాలకుర్తి నాగేశ్వరరావు,రసీదు, రజ్జి, బూర్లో లక్ష్మీనారాయణ, మాడిశెట్టి మదన్మోహన్, గేల్లా కృష్ణవేణి నసంశెట్టి భరత్. నక్క నవీన్. దామల్ల సూర్య. సుంచు అన్వేష్. పిల్లిగుంట్ల సాయి. వాసికర్ల గణపతి. పేరం అజయ్. గొల్లపల్లి చక్రపాణి. కంద అనిల్. కుంచపు వెంకటేశ్వర్లు. తూములూరి నరసింహారావు, దానల వెంకటరమణ, సాది శంకర్, సముద్రాల శీను, పత్తికొండ శీను, కలిమి భద్రయ్య, రసీదు, వెన్నపండు, లింగంపల్లి సైదులు, కైలాసపు వేణుగోపాలు, బొమ్మ నాగార్జున, కొండరుపోలు వీరబాబు, వల్లపు రమేష్ ఎస్.కె యేసు బోయిన శ్రీశైలం, లింగం పల్లి సైదులు ముద్దు కృష్ణ, శ్రీను, అప్పల రవి, టి రాంబాబు, తురక వీరభద్రమ్, లిపిడుగు మల్లికార్జున్, లిపిడుగు ఉపేందర్, నల్లపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా ప్రజలకు ఎంపీ నామ శ్రీరామ నవమి శుభాకాంక్షలు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. "శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి, మంచి నీతి జీవనానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో శ్రీరాముని జీవితం ఒక గొప్ప మార్గదర్శకమని శాంతి, సహనం, విశ్వాసం, కష్టనష్టాలను అధిగమించే స్థైర్యం వంటి విలువలను శ్రీరాముని జీవితం మనకు నేర్పుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పర్వదినం ప్రజలందరికీ సంతోషం, ఆయురారోగ్యం, శాంతి, ఐశ్వర్యాలను అందించాలని ఆకాంక్షిస్తూ, రామ నామ స్మరణ మనల్ని ధర్మపథంలో నడిపించే శక్తిని ఇస్తుందన్నారు. "ప్రతి ఒక్కరికి న్యాయం, సమానత్వం కలిగే రామ రాజ్యం లాంటి పాలన అందాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని, ప్రజలందరికీ ఈ పర్వదినం శుభ ఫలితాలను అందించాలని కోరుకుంటున్నాని నామ తెలిపారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, గొప్ప రాజకీయవేత్త, భారత మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం నగర బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య పోరాటంలో అగ్రభాగంగా నిలిచారు అని గుర్తు చేశారు. సమాజ హితమే ధ్యేయంగా, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అమోఘం అని అన్నారు. తరతరాలకు ఆయన చూపిన మార్గదర్శకత్వం ఆదర్శప్రాయం అని కొనియాడారు. కార్యక్రమంలో. డిప్యూటీ ఫ్లోలిడర్ 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బుల్, కార్పొరేటర్లు బుర్రి వెంకట్ ,కూరాకుల వలరాజు,దండా జ్యోతి రెడ్డి, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ ,మాజీ కార్పొరేటర్ మచ్చ నరేందర్ ,బుర్రి వినయ్, మేకల సుగుణ రావు, పల్లా రాజశేఖర్, నగర ప్రచార కార్యదర్శి సకినా , ఉబ్బలపల్లి నిరోషా, మాధవి,హెచ్చు ప్రసాద్, ఆరంపల వీరభద్రం, నెమలి కిషోర్, మాటేటి కిరణ్, నారమళ్ళ వెంకన్న, వీరేందర్,ఉస్మాన్, కోడి రెక్కల ఫ్రాన్సిస్, కృష్ణ, ఫణి కృష్ణ,కోడి వీరబాబు, సైదా హుస్సేన్, కంచర్ల పుల్లారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాబు జగ్జీవన్ రామ్ అభిమానులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**సత్తుపల్లి, ఏప్రియల్ 5 (ప్రజా జ్యోతి) :** మండల పరిధి లోని 15వ ప్రత్యేక పోలీసు పటాలము, బి.గంగారం నందు ఘనంగా శ్రీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పటాలపు కమాండెంట్ శ్రీయన్.పెద్దబాబు పాల్గొని శ్రీ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరికీ ఆదర్శమూర్తి అయిన శ్రీ బాబు జగ్జీవన్ రామ్ చట్ట సభలలో ప్రతినిధ్యం వహించి,దేశానికి మరియు సమాజనికి చేసిన సేవలను కొనియాడారు, ముఖ్యంగా ధళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని,అటువంటి మహనీయుని ఆశయ సదనకై మనమందరము కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి సహాయ దళాధిపతి శ్రీ యస్.డి.రంగారెడ్డి మరియుఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు పటాలపు ఇతర అధికారుల, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**సత్తుపల్లిద, ఏప్రియల్5 (ప్రజా జ్యోతి) :** దివంగతులు,మాజీ ప్రధాని స్వర్గీయ బాబు జాగ్జీవన్ రావ్ 118 వ జయంతి వేడుకలను పట్టణంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వ ర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ దగ్గరలో ఉన్న ఆయన విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోరాట యోధుడు, సంఘ సేవ, సంస్కర్త, భారతదేశానికి ఎనలేని సేవలు చేశారని, నేటి యువతరం ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని, ఆయన చేసిన త్యాగాలు భావితరాల వారికి గుర్తుండి పోయేలా తెలియ జేయాలని కొనియాడారు. కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, గాదె చెన్నారావు,మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,యూనిస్,రఫీ,కమల్ పాషా, దూదిపాళ్ళ రాంబాబు,వినుకొండ కృష్ణ, గఫార్,రవి,రామారావు,తోట సుజలా రాణి,కంటే నాగలక్ష్మి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ - బిజెపి ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం!

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఏప్రిల్ 8వ తేదీన అఖిలభారత నిరసన దినం సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ కొత్త బస్టాండ్ సెంటర్స్ లో కరపత్రం ద్వారా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాం ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ పాల్గొని మాట్లాడుతూ మనదేశంలో కార్మిక వర్గం భద్రత కోసం మంచి వేతనం కోసం ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం ఎద్దుమిస్తుంటే మరొకవైపు రైతులు పండించిన పంటల గిట్టుబాటు ధర చట్టం కోసం చట్టపరమైన హామీలు రుణ రద్దు డిమాండ్లతో పోరాడుతుంటే సమగ్రమైన వ్యవసాయ కార్మిక చట్టాల కోసం వ్యవసాయ కార్మికులు భూమిలేని పేద రైతులు భూమికోసం ఆదివాసీలు అటవీ హక్కుల చట్టం 2006 అమలు కోసం జెల్ జంగల్ జమీన్ రక్షణ కోసం పోరాడుతుంటే సామాజిక వివక్షత అణిచివేతకు లోనైన వర్గాలు సమాజంలో సరైన గౌరవప్రదమైన స్థానం విద్యా ఉపాధి సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తుంటే యువత సురక్షితమైన ఉపాధి కోసం విద్యార్థులు సార్వత్రిక ఉచిత లౌకిక శాస్త్రీయ విద్య కోసం మహిళలు భద్రత సమానత్వం సరైన ప్రతిష్ట కోసం ఆందోళన నిర్వహిస్తుంటే మైనార్టీలో ముఖ్యంగా ముస్లింలు జీవన భద్రత జీవనోపాధి కోసం రాష్ట్రాల సమైక్యవాదం కోసం చిన్న మధ్య తరహా వ్యాపారులు వారి అభివృద్ధి కోసం పోరాడుతున్నారు . ఈ పరిస్థితుల్లో ఆర్ఎస్ఎస్ బిజెపి విహెచ్పి బజరంగ్దళ్ తదితర ఆర్ఎస్ఎస్ పరివారం 1973లో చనిపోయిన ఔరంగజేబు సమాధి గొడవలు రేకెత్తించి అమాయకపు హిందూ ప్రజలను రెచ్చగొట్టాలని ప్రయత్నిస్తున్నారు ఆర్ఎస్ఎస్ బిజెపి గురూజీ ఎంఎస్ గోల్వాల్కర్ బోధనలు అమలు చేయడానికి సన్నాహాలు వేగవంతంగా



సాగిస్తున్నారు గోల్వాల్కర్ ఏమి రాశాడు ఒకే దేశం ఒకే రాష్ట్రం ఒకే శాసనసభ ఒకే కార్యనిర్వాహక సంస్థ అని ప్రకటించాలని ప్రాంతీయ మత భాషా పరమైన లేదా ఇతర అస్తిత్వాలు మన సమగ్ర సామరస్యాన్ని దెబ్బతీస్తాయి కనుక వాటికి అవకాశం ఇవ్వకుండా ఏకీకృత ప్రభుత్వ విధానాన్ని స్థాపించడానికి రాజ్యాంగాన్ని పునర్ పరిశీలన చేసి తిరిగి రూపొందించాలని కాబట్టి ఫాసిస్టు ఆర్ఎస్ఎస్ బిజెపి సమైక్యవాదం పై ప్రభుత్వం చేస్తున్న దాడి అనేది వేకికృతం కనుక నాలుగు కార్మిక కోడులు కొత్త వ్యవసాయం మార్కెటింగ్ బిల్లు కొత్త విద్యా విధానాలకు వ్యతిరేకంగా భౌలత్వ సామక్యవాదం లౌకికవాదం ప్రజాస్వామిక రక్షణ కోసం మన పార్టీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మర్క్స్ మాస్ లైన్ ఏప్రిల్ 8వ తేదీన అఖిల భారత నిరసనదినంగా పాటించాలని పిలుపునిచ్చింది ఈ పోరాటం నవ్య ఉదారవాద ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు ఎన్ ఆజాద్. యశ్వంత్. ప్రసాద్. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా త్రివేణి గ్రాడ్యుయేషన్ డే వేడుకలు






**ఖమ్మం ప్రతినిది, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రీ ప్రైమరీ మరియు ప్రైమరీ విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు పాఠశాల యాజమాన్యం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించినట్లు త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. సాయంత్రం సూర్య తేజ ప్రైమ్ హొటల్ లో జరిగిన ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యు యేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాధవరావు గారు మరియు 5వ తరగతి చదువుతున్న విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో ప్రముఖ ప్రొఫెసర్ ఎస్ ఆర్ ఎండ్ బి జి ఎన్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి సర్వేశ్వరరావు హాజరయ్యారు ముఖ్యఅతిథి మాట్లాడుతూ చిన్నపిల్లల మనసు ఎంతో సున్ని తమైందని ఆ మనసును కష్టపెట్టకుండా మానసిక ఒత్తిడికి దూరంగా ఆడు తూ పాడుతూ నేర్చుకునే లాగా ఒత్తిడి లేని విద్యను అందించాలని సూచిం చారు అంతేకాకుండా తల్లిదండ్రులు తమ విలువైన నాణ్యమైన సమయాన్ని పిల్లల కోసం కేటాయించాలని మానవ సంబంధాలు నైతిక విలువలు చిన్న ప్పటి నుంచే బోధించాలని ఈ బాధ్యత ఉపాధ్యాయుల పైన తల్లిదండ్రుల పైన ఎంతో ఉందని సూచించారు కేజీ విద్యను పూర్తి చేయడానికి సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేపు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు

**సత్తుపల్లి, ఏప్రియల్ 5(ప్రజా జ్యోతి) :** ఈనెల 7 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అనగా సోమవారం ఆరోగ్య దినోత్సవ వేడుకలను నిర్వహించ నున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సత్తుపల్లి అధ్యక్షుడు ప్రముఖ కంటి వైద్యులు కట్టా శివాజీ శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం 2కే రన్ నిర్వహిస్తున్నామని, ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు పాత బస్టాండ్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,



కల్లూరు ఏసిపి అని శెట్టి రఘు, మున్సిపల్ కమిషనర్ నరసింహా లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని అన్నారు. 2కే రన్ లో పాల్గొనేవారు తప్పనిసరిగా తెల్లని టీ షర్ట్ ధరించాలని, విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతి 1000,ద్వితీయ బహుమతి800, తృతీయ బహుమతి 600 రూపాయల నగదు పారితోషకం అందిస్తామని వారు తెలియజేశారు. మెడికల్ అసోసియేషన్ బాధ్యులు ఉదయం తెలిపిన సమయానికి అందరూ చేరుకొని విజయవంతం చేయాలని కోరారు. మిగిలిన వివరాలు కొరకు 8333911345 ఈ నెంబర్ కు సంప్రదించాలని అన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు ఆన్లైన్ సేవలు

### విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** విద్యుత్ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా ఆన్లైన్ ఎల్సీ (లైన్‌క్లియర్) యాప్ ను ప్రవేశపెడుతున్నామని ఖమ్మం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు. ఎల్సీలు తీసుకొని పనిచేసే సమయంలో చాల మానవ తప్పిదాలు జరుగుతున్నాయని, ఒక ఫీడర్ బదులు మరో ఫీడర్ ఎంచుకోవడం, పంపిణీ వ్యవస్థను సరిగ్గా గుర్తుచేసుకోకపోవడం, సమాచారలోపం, తదితర కారణాల వలన విద్యుత్ ప్రమాదాలు ఉద్యోగులకు జరుగుతున్నాయన్నారు. వీటన్నింటిని నివారించడానికి ఆన్ లైన్ ఎల్సీ (లైన్ క్లియర్) యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. ఈ యాప్ ద్వారా మానవ తప్పిదాలను పూర్తిగా నివారించవచ్చని స్పష్టం చేశారు. అనవసరమైన ఎల్సీలు తగ్గించవచ్చని చెప్పారు. ఎల్సీల సమయాలను గణనీయంగా తగ్గించవచ్చని, ఎల్సీలు తీసుకున్న సమాచారంపై అధికారులకు వెనువెంటనే తెలుస్తుందని వివరించారు. సంబంధిత ఏఈ గారి అనుమతి లేకుండా తీసుకునే ఎల్సీ లను నివారించవచ్చన్నారు.

**ఎల్సీ యాప్ అమలు చేయు విధానం :**

మొదట ఎల్సీ తీసుకోవాలనుకున్న లైన్ మెన్ ఎల్సీ( లైన్ క్లియర్ ) యాప్ ఓపెన్ చేసి అందులో సంబంధిత ఫీడర్ లో ఎల్సీ కావాలని సంబంధిత ఏ.ఈ గారికి విన్నవించుకుంటాడు. ఏ.ఈ లైన్ మెన్ విన్నపాన్ని పరిశీలించి ఆ ఫీడర్‌లో ఎల్సీ ఇవ్వచ్చా లేదా అని, అత్యవసర అవసరాలు ఏమైనా ఉన్నాయా లేదా అని మరే ఇతర షెడ్యూల్ చేయబడిన పనులు ఉన్నాయా లేదా అని ఆలోచించి నిర్ణయం తీసుకుంటాడు. ఏ.ఈ గారి నిర్ణయం ఎల్సీ ఇవ్వచ్చు లేదా నిరాకరించవచ్చు. అలా ఏ.ఈ ఎల్సీకి అనుమతి ఇవ్వగానే సంబంధిత లైన్ మెన్ కి వెళ్తుంది. అలాగే సబ్‌స్టేషన్ ఆపరేటర్‌కు ఏ ఫీడర్ ఇవ్వాలో యాప్ ద్వారా వెళ్తుంది. అలా సబ్‌స్టేషన్ ఆపరేటర్ కు ఎల్సీ ఇవ్వాల్సిన సమయంలో ఏమరపాటుగా చేసే పొరపాట్లను నివారించుటకై తగు సూచనలు , జాగ్రత్తలు యాప్ తెలియ పరుస్తుంది . అనగా హెల్మెట్ పెట్టుకోవాలని , హ్యాండ్ గ్లౌజ్ వేసుకోవాలని , ఎర్త్ రాడ్ వెయ్యాలని, ఎబి స్విచ్ ఓపెన్ చేసారా లేదా అని యాప్ గుర్తు చేస్తుంది . వీటన్నింటిని సబ్ స్టేషన్ ఆపరేటర్ చేసి ఫోటో తీసి యాప్ లో అప్ లోడ్ చేస్తే ఆ ఫోటోను యాప్ ద్వారా లైన్ మెన్ చూసుకొని ఆ ఫోటోలో కన్పిస్తున్న ఫీడర్, ఎబి స్విచ్ ఓపెన్ చేసారా లేదా అని ధ్రువీకరించుకొని పనికి ఉపక్రమిస్తాడు. అప్పుడు సబ్ స్టేషన్ ఆపరేటర్ ఎల్సీ రిటర్న్ చేసే క్రమంలో ఎర్త్ రాడ్ తీసారా , ఎబి స్విచ్ ఓపెన్ చేసారా లేదా యాప్ అడుగుతుంది . ఇలా ఎల్సీ పూర్తి అవుతుంది . రిటర్న్ చేసిన ఎల్సీ సమాచారం ఏ.ఈ గారికి వెళ్తుంది. విద్యుత్ వినియోగదారులకు మరింత ఉత్తమ సేవలు అందించడంలో భాగంగా భద్రత ప్రమాణాలను పెంచడానికి ఈ ఎల్సీ యాప్ రూపొందించామని చెప్పారు. అలాగే ఎల్సీ( లైన్ క్లియర్ ) యాప్ ద్వారా విద్యుత్ అంతరాయాల సమయాలు, మానవ తప్పిదాలను నివారించవచ్చని పేర్కొన్నారు .

# అందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు మంత్ర తుమ్మల

### ప్రత్యేక పూజలు పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే మట్టా





**సత్తుపల్లి, ఏప్రియల్ 5 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శ్రీరామ నవమి ముందస్తుగా మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాములవారి ఆశీస్సులు అందరు పై ఉండి అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి రాముల వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో రావి నాగేశ్వరరావు నరుకుల్ల అప్పారావు ఉడతనేని అప్పారావు, పానెం ఈశ్వర్ కాంగ్రెస్ నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతిని త్రివేణి పాఠశాలలో హాస్టల్ విద్యార్థుల సమక్షంలో వేడుకగా జరుపుకున్నారు ఈ సందర్భంగా జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ జగజీవన్ రామ్ జాతికి చేసిన సేవ మరో లేనిదని ఆయన జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహనీయుల జయంతి వర్ధంతి వేడుకలను జరుపుకోవడం వారిని గుర్తు చేసుకోవడం వారి మార్గంలో నడవడం భావితరాలకు అత్యంత ఆవశ్యకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని సాధనకు కృషిచేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**(ప్రజా జ్యోతి) :** పోటీ పరీక్షలలో అభ్యర్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, వాటి సాధన దిశగా పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం బైపాస్ రోడ్ లోని జలగం వెంగళరావు తెలంగాణ బిసీ స్టడీ సర్కిల్ ను సందర్శించారు. గ్రూప్ డి, న్యాయ విభాగం, జూనియర్ లెక్చరర్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, ఐ.డీ.బి.సి. వంటి వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలి, ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారు అడిగిన వాటర్ కూలర్స్, స్టడీ చైర్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోటీ పరీక్షలకు సంబంధించి అప్ డేట్ అయిన పుస్తకాలను ఉంచాలని, అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభ్యర్థులతో సముహంగా కూర్చుని మాట్లాడుతూలి .. మన జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, దాని సాధనకు నిజాయితీగా శ్రమ చేయాలని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సాకులు వెతకకుండా ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటే గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆస్కారం ఉందన్నారు. ఆలోచనతో పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ప్రతి ప్రయత్నంలో గొప్ప స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. మన బాధ్యతలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడితే విజయం వరిస్తుందని తెలిపారు. సులభమైన జీవితం ఎవరికి ఉండదని, తేలికగా లభిస్తే దాని విలువ మనకు తెలియదని అన్నారు. సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తి ఇచ్చేవారు ఉన్నారని అన్నారు. తాను చేరుకోని ఉన్నత స్థితిని బిడ్డలు, తన సాధించాలనే కష్టపడి చదువిస్తున్న తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని ఉద్బోదించారు. చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, 10వ తరగతి నుంచి తండ్రి తీసుకున్న శ్రద్ధ కారణంగా బాగా చదివానని అన్నారు. డిగ్రీ తర్వాత జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని సివిల్స్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని అన్నారు. మనం గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత సమాజంలోని పదిమందిని ఆదుకొని వారు కూడా ఉన్నతస్థాయికి చేరుకునేలా కృషి చేయాలని అన్నారు మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి మనమే ముందుకు బాటలు వేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ సందర్శన సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, తదితరులు ఉన్నారు.

## గడప గడపకు సంక్షేమం అందించడమే నా లక్ష్యం ఎమ్మెల్యే మట్టా

**సత్తుపల్లి ఏప్రియల్ 5 (ప్రజా జ్యోతి) :** సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు ఏరి కోరి అత్యధిక మెజార్టీ ఇచ్చి,కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరు తుందని ఆశతో నన్ను గెలిపించి నందుకు,ప్రతి గడప గడపకు సంక్షేమ పథకం అందించడమే నా లక్ష్యంగా ఉన్నానని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రుద్రాక్షపల్లి పంచాయతీలో గల సత్యం పేట గ్రామంలో సర్కార్ సన్నబియ్యాన్ని ప్రారంభించారు. అక్కడున్న గిరిజనులకు బియ్యం పంపిణీ చేసి అనంతరం వారితో కూర్చొని సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అత్యధిక లబ్ధి నిరుపేదలకు చేకూరుతుందని, కని విని ఎరుగని రీతిలో దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. నిరుపేదలకు ఈ పథకం ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,ఒగ్గు భూపతిరెడ్డి,తోట సుజలా రాణి,భరత్ కుమార్, కందిమల్ల నాగప్రసాద్, మహిళలు పాల్గొన్నారు.



## జిల్లాలో అకాల వర్షాలకు దెబ్బ తిన్న పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి

### సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్రావు డిమాండ్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం, ఏప్రిల్ 5 (శనివారం): గురువారం జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులకు చేతికొచ్చిన పంటలు నేలమట్టం అయ్యాయని సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణంలో జరుగుతున్న మార్పుల వలన వర్షాకాలం, ఏసంగి పంటలు అతివృష్టి, అనావృష్టి వల్ల దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టాలను చవి చూస్తున్నారని అన్నారు. అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి జిల్లాలో ఇప్పటికే కోతకు వచ్చి కళ్లాలలో నిలిచిపోయిన వరి, మిర్చి, మొక్క జొన్న పంటలు నీటి పాలు అయ్యాయని, రైతులు సర్వస్వం కోల్పోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. నష్టపోయిన పంటలకు మిర్చికి క్వింటాలుకు 25 వేలు, వరి, మొక్క జొన్నలకు క్వింటాకు 30 వేలు చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చే నష్ట పరిహారం విషయంలో నిబంధనలను సడలించాలని అన్నారు.

## నారాయణ జమ్మిబండ క్యాంపస్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి):** నారాయణ జమ్మిబండ క్యాంపస్ లో ప్రిన్సిపాల్ రేఖ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ వేడుకలు అంబరాన్నంటాయి . ఈ వేడుకలో చాంప్స్ విద్యార్థులకు మరియు కిడ్స్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఏజీఎం రాంకీ విచ్చేసి పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు . ఆయన చిన్ననాటి నుండే పిల్లలకు ఇలాంటి వేడుకల వల్ల సృజనాత్మకత మరియు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి కుమార్ , హెచ్ ఆర్ సతీష్ , హై స్కూల్ కో ఆర్డినేటర్ ప్రవీణ్ , చాంప్స్ కో ఆర్డినేటర్ వినోద , కిడ్స్ కో ఆర్డినేటర్ నీలిమ , ఏ డి షరీఫ్ , చాంప్స్ వీపీ అష్రఫ్ , కిడ్స్ వీపీ అనూష , ఏఓ నరసింహరావు , తల్లితండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జీళ్ళచెరువు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం : అంజయ్య

## జీళ్ళచెరువు గ్రామంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు



**కూసుమంచి, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో జీళ్ళచెరువు గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెంద్ర అంజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు అన్నారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని శివాలయం బజార్ లో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈజీఎస్ పథకం నుంచి మంజూరు చేసిన రూ.5లక్షలతో నూతన సీసీ రోడ్డుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ వచ్చిన ఏడాదిలోనే రూ.1కోటి వ్యయంతో సీసీ రోడ్లు, రూ.5.36కోట్లతో బీటీ రోడ్లు మంజూరు చేశామని తెలిపారు. కాంగ్రెస్ వచ్చిన అతి కొద్ది నెలల్లోనే ఇన్ని సీసీ రోడ్లు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మా గ్రామానికి ఇంత అద్భుతంగా నిధులు మంజూరు చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హాయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జీళ్ళచెరువు గ్రామాభివృద్ధి కోసం పనిచేస్తామని, పదవుల కోసం కాకుండా కేవలం గ్రామం కోసం, గ్రామస్తుల కోసం పని చేస్తామని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, గోపగాని వీరబాబు, బాలబోయిన శ్రీనివాస్, దేవాలయ డైరెక్టర్ లు రామదుగు నాగేశ్వరరావు, గుమ్మడెల్లి వెంకన్న, కత్తి శ్యామ్, బెజవాడ శ్రీకాంత్, పెంద్ర ప్రసాద్, గ్రామస్థులు మామిళ్ళపల్లి రామాచారి, అప్పారావు, ముద్రబోయిన ఉపేందర్, పోతురాజు, ముద్రబోయిన రామన్న, నాగేశ్వరరావు, పెంద్ర నాగేష్, గుమ్మడెల్లి నరేష్, గుమ్మడెల్లి వెంకన్న, జల్లి వెంకన్న, గుమ్మడెల్లి వీరబాబు,గుమ్మడెల్లి గణేష్, గుమ్మడెల్లి ఉపేందర్, పెంద్ర కుమార్, పెంద్ర ఎర్రయ్య, పెంద్ర రవి, మదూరి లింగయ్య, ముద్రబోయిన గోపి, అర్చకులు చిలకమర్ర సీతారామానుజ చార్యులు, స్వామినాథ్, ముదంబ శ్రీమన్నారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో భోజనం చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**కూసుమంచి, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :** కూసుమంచిమండలం జుజ్జులరావుపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా కనతల ఉమ నాగయ్య 18 కేజీలు సన్న బియ్యం పొందారు..ఈ సందర్భంగా కనతల ఉమ తమ ఇంట్లో సన్న బియ్యంతో వంట చేయగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ స్వయంగా భోజనం చేశారు. ఈసందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి కడుపు నింపాలనే లక్ష్యంగా దేశంలోనే ఎక్కడ లేని విధంగా ప్రజా పంపిణీలో గోప్ప పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టారని అన్నారు.ఈ సందర్భంగా కనతల ఉమ నాగయ్య వారి కుటుంబానికి ఉచిత బస్సు ప్రయాణం,రుణమాఫీ,రైతు భరోసా,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న ధాన్యానికి రూపాయలు 500 బోనస్,ఉచిత సన్న బియ్యం,500 రూపాయలకే గ్యాస్ ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి రాంరెడ్డి, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**కల్లూరు, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :** భారతదేశ మాజీ ఉపప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతి వేడుకలు కల్లూరు పట్టణం లోని అంబేద్కర్ కూడలి వద్ద కల్లూరు మండల ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి,డాక్టర్ బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా చౌదరి,ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు,పలువురు దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి,డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చంద్రరావు రిటైర్డ్ ఆర్ సి ఓ పుల్లయ్య తో పాటు పలువురు దళిత సంఘాల నాయకులు ప్రసంగించారు.దేశ తొలి ఉప ప్రధానిగా ఎన్నో పదవులను చేపట్టి సమాజ స్థాపన కోసం జీవితాంతం బాబు జగ్జీవన్ రావు కృషి చేశారని పేర్కొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, గొప్పసంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఇదే సందర్భంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకల కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి చేశారు.అనంతరం ప్రజలకు పులిహోరను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సంగేపు రామకృష్ణ,మాజీ ఎంపీటీసీలు కొండూరి కిరణ్ కుమార్, ఖమ్మంపాటి పుల్లారావు,దామాల రాజు,పంచాయతీ మాజీ వార్డు సభ్యులు బొల్లం రామారావు,మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు,కప్పల బంధం మాజీ సర్పంచ్ నందిగాం ప్రసాద్,దళిత సంఘాల నాయకులు పరిగడుపు రాము,తేళ్లూరి తిరుమల రావు, యంగల వెంకటేశ్వర్లు,ఆర్టీసీ నాగేశ్వరరావు బొల్లెపోగు కృష్ణ, నల్లగట్ల మధు,యంగల సురేష్, ఖమ్మంపాటి రమేష్ బైర్లకాంతారావు,గుర్రాల సత్యానందం తదితరులు పాల్గొన్నారు.



# త్రివేణి పాఠశాలలో అంబరాన్నంటిన శ్రీరామనవమి ఉత్సవాలు



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** శ్రీరామనవమి సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలను హాస్టల్ విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది అందరూ కలిసి విద్యార్థిని విద్యార్థుల చేత శ్రీ సీతారామచంద్ర స్వామి మూర్తులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు వడపప్పు పానకం పులిహోరలు విద్యార్థిని విద్యార్థులకు పంచడం జరిగింది ఈ సందర్భంగా డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో శ్రీరామచంద్రుడు మర్యాద పురుషోత్తముడని రామచంద్రుని నుండి మర్యాద మరియు సాత్వికమైన జీవనము పితృభాక్య పరిపాలన మొదలైన ఉత్తమ లక్షణాలను విద్యార్థులు అలవర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శ్రీరాముడు ప్రపంచానికి ఆదర్శ పురుషుడని ఆ పురుషోత్తముని జీవనము మానవాళికి నిత్యము ఆచరణీయమని ఆ విధంగా విద్యార్థిని విద్యార్థులు శ్రీరాముని యొక్క జీవనాల నుంచి మంచి లక్షణాలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురలీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న రాయల, పువ్వాళ్ళ



**కూసుమంచి, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దిరెడ్డి గోపాల్ రెడ్డి దశ దిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు చీరల పంపిణీ



**కల్లూరు, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :** రిటైర్డ్ ఉద్యోగి ఎస్కే అబ్దుల్ లతీఫ్ ఆధ్వర్యంలో విజ్ఞాన్ విద్యానికేతన్ స్కూల్లో ఎస్సై డి హరిత చేతుల మీదుగా నిరుపేద ముస్లిం మహిళలకు రూ. 36 వేల విలువైన చీరలు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై హరిత మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలని తపన ఉన్న లతీఫ్ నిరుపేద మహిళలకు వృద్ధులకు చీరల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా వచ్చిన ఎస్ఐ హరితను విజ్ఞాన్ స్కూల్ యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు వేల్పుల కృష్ణయ్య విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ ఎస్ కే ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి..)

సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించి యూనివర్సిటీని మంజూరు చేస్తూ ప్రకటన జారీ చేశారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటుతో అంతర్జాతీయ ఖ్యాతి లభించనుంది. దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ని కొత్తగూడం జిల్లాలో మంజూరు చేయడం ఉమ్మడి జిల్లాకు లభించిన గొప్ప గౌరవంగా చెప్పవచ్చు

**300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం....**

సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపుదిద్దుకోనుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాదిమందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారనుంది. మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడం ద్వారా వేలాదిమంది యువ శాస్త్రవేత్తల ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషిస్తాయి. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంది.

**ఫలించిన మంత్రి తుమ్మల కృషి**

అపర చాణిక్యుడిగా...అభివృద్ధి ప్రదాతగా, విజన్ కలిగిన నేతగా మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన మంత్రి తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రదాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చాలని పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వినతి పత్రాలు లేఖలు అందించి తన పంతం నెగ్గించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా, దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. తన అభ్యర్ధనను పరిగణలోకి తీసుకుని ప్రతి అంశాన్ని ప్రతి పనిలో సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**భద్రాద్రికి మహర్దశ...యువతకు ఉద్యోగం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ గా మార్చి మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించునున్నాయి. వేలాదిమంది విద్యార్థులు ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రస్థాయిలో ప్రవేశాలు కల్పించే అరుదైన అవకాశం లభించనుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల నలుమూలల నుంచి విద్యార్థులకు చదువుతోపాటు ఉపాధి అవకాశాలు లభించాయి.

**ప్రత్యేక వనరులు... దేశ స్థాయిలో ఖ్యాతి**

భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. ఇక్కడ బొగ్గుతోపాటు అన్ని ఖనిజాలు ( సహజ వనరుల) ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఉన్నాయి. నేషనల్ హైవే కి సమీపంలో 300 ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టీల్ ప్లాంట్, నావా లిమిటెడ్ , ఫెరో ఎల్లాయి,ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది. రోడ్డు మరియు రైలు రవాణా మార్గాలు ఈ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్నాయి. 35 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఉండవు. అన్ని అవకాశాలు ఉన్న దృష్ట్యా ఇక్కడ ఎర్త్ సైన్సెస్ విద్యాలయం ఏర్పాటుకు అనుకూల అంశాలుగా ప్రభుత్వంపరిగణించింది.

# డాక్టరేట్ పొందిన రాధాకృష్ణమూర్తి,శ్రీనివాస్ ను సన్మానించిన లక్కినేని రమేష్

**కల్లూరు, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :** పట్టణ పరిధిలో ప్రముఖ వ్యాపారవేత్త లక్కినేని రమేష్ స్వగృహం నందు ఇటీవల పాండిచ్చేరిలో ఇంటర్నేషనల్ పీస్ ఆఫ్ కౌన్సిల్ యూనివర్సిటీ నుంచి వారు చేసిన సేవలకు గాను సోషల్ ఆఫ్ డాక్టర్ అవార్డును ప్రధానం చేయుట జరిగింది.అందుకు డాక్టర్ కావేటి రాధాకృష్ణమూర్తి,డాక్టర్ ఏసన్నపల్లి శ్రీనివాస్ లను సన్మానించడం జరిగినది.సత్య నాగ స్వచ్ఛంద సేవా సొసైటీ,మారత్తమ్మ సేవా సొసైటీ.అనే సేవా సంస్థలు వారి తల్లిదండ్రులు పేరుమీద స్థాపించి తద్వారా అనేకమందికి అనేక విధాలుగా వారికి తోసినంత గా అనాధలకు,అభాగ్యులకు, నిరుపేదలకు,గుట్ట కోయిలకు చేతనైనంత సాయం చేస్తూ మరి కొంతమందికి వారి గురించి తెలియజేస్తూ వారి ద్వారా కూడా వారికి అనేక విధాలుగా అనేక సహాయం చేస్తున్న వారి సేవలు హర్షనీయమని కల్లూరు గ్రామ ప్రజలు వారిని అభినందించడం జరిగింది.అదే సందర్భంగా వాల్ అఫ్ కైండ్( దయగల గోడ) ఫౌండేషన్ నిర్వాహకులు దంతాల సుధాకర్ అమర్లపూడి చక్రవర్తి ఒడిచేన విజయ్ కుమార్ మాట్లాడుతూ మా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా కరోనాలో ఎంతోమందికి సహాయం చేసి ఉన్నాము అదేవిధంగా కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద దయగల గోడ అనే టైటిల్ తో పాత వస్తువుల స్టోర్ చేసే ఒక



షెల్టర్ ఏర్పాటు చేసి ఎంతోమందికి బట్టలు అందించడంలో మా వంతు సహాయం మేము చేస్తున్నాము అదేవిధంగా మా తోటి మిత్రులైన రాధాకృష్ణమూర్తి,శ్రీనివాస్ వారు చేసే సేవలు మాకు చాలా ఆనందంగా ఉన్నది ఇంకా చాలా చేయాలని కోరుకుంటూ వారిని శాలువాతో సత్కారం చేశామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘ ప్రెసిడెంట్ బయ్యారపు నరేంద్ర,ప్రముఖ జర్నలిస్టు చెవుల నరేష్ లు,మాజీ ఎంపీటీసీ దామాల రాజు బొబ్బన ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# పిండిప్రోలు గౌతమి కాన్సెప్ట్ స్కూల్లో 13 వ యూనివర్స్ డే వార్షికోత్సవం

## విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి

## ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :** విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తిరుమలాయపాలెం మండల ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ అన్నారు, తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం గౌతమి కాన్సెప్ట్ పాఠశాలలో 13వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది, పిల్లల ఆటపాటలతో కనువిందు చేశారు గౌతమి కాన్సెప్ట్ పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఘనంగా అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో సిలార్ సాహెబ్, మాజీ జడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ పాల్గొన్నారు. పిల్లల తల్లిదండ్రులు గౌతమి కాన్సెప్ట్ పాఠశాలలో మా పిల్లలు చదివినందుకు చాలా సంతోషంగా ఉందని తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం





చేశారు, ఈ కార్యక్రమంలో గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్ కాంపాటి బాబురావు ప్రమీల దంపతులు, కరస్పాండెంట్ ఊడుగు ఉపేందర్, ప్రిన్సిపల్ ఊడుగు అప్పారావు, ఉపాధ్యాయులు కవిత, మౌనిక, నాగమణి, పిల్లల తల్లిదండ్రులు పిండిప్రోలు చుట్టుపక్క ఉన్న గ్రామాల ప్రజలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొని ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# నో మినరల్.. అంతా జనరల్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజారోగ్యం ప్రశ్నార్థకమైంది. వాటర్ ప్లాంట్ నిర్వాహకులు బోరు నీటిని శుద్ధి చేసి క్యాన్లు, బబుల్స్ ద్వారా అమ్ముతున్నారు. ఈ నీటిని జియాలిస్ట్ పరీక్షించి వివరాలను పట్టిక బోర్డులో ఉంచి బ్యాచ్ నెంబరు నమోదు చేయాలి. ఈ నీటిని శుభ్రం చేసిన కేంద్రంలో నుండి మార్కెట్కు పంపాలి. కానీ ఈ పరిస్థితి ఏ ప్లాంట్ లోను లేదు. పై పెచ్చు వాటర్ సరిగా శుద్ధి చేయడం లేదని విమర్శలు కూడా వస్తున్నాయి. ప్రజల వద్ద డబ్బు దండుకోవడానికి 15 రూపాయలు 20, గ్రామీణ ప్రాంతాల్లో కూల్ వాటర్ అయితే 30 రూపాయలకు గా విక్రయిస్తూ జనాలను దోచుకుంటున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. అయినా వ్యాపారులు నాణ్యమైన నీటిని మాత్రం అందించడం లేదని విమర్శలు వస్తున్నాయి. కొన్నిచోట్ల ఐఎస్ఐ అనుమతులు అసలే లేవు. ప్లాంట్లు నిర్వాహకులకు అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా కొనసాగిస్తున్నారు. మండల పరిధిలో వ్యాపారం చేస్తున్న వాటర్ ప్లాంట్ నిర్వాహకులంతా ట్రేడ్ లైసెన్స్ పొంది ఉండాలి. కానీ అలా ఎవరు ట్రేడ్ లైసెన్స్ పొందలేదు. పొందని వాటిని గుర్తించి అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవడం లేదు. అనుమతులు లేకుండా బోర్లను తవ్వి వాటిని నాణ్యతలేని ఫిల్టర్లతో వడబోసి విక్రయిస్తున్నారు. వీటిపై రెవెన్యూ శాఖ పర్యవేక్షణ అసలు లేదు. ప్రభుత్వ రూపొందించిన వాల్టా వాటర్ ల్యాండ్ అండ్, (టీ) చట్టం కూడా పనిచేయదు.

**వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే.**

మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఏడాదికి కనీసం రూ. 10 నుంచి రూ. 15 లక్షలు పెట్టుబడి, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ ( బి ఎస్ ఐ ) నిబంధనలు పాటించడంతోపాటు ఐఎస్ఐ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలి. వాటర్ ప్లాంట్ లో ఫార్మసిస్టులు, ఇతర వర్కర్లు ఉండాలి. వారికి ప్లాంట్ యజమానులే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించాలి. నీటిలో మినరల్స్ ఎంత శాతం ఉన్నాయో ఫార్మసిస్ట్ నిర్ధారిస్తారు. కూసుమంచి మండల వ్యాప్తంగా వాటర్ ప్లాంట్లలో ఫార్మసిస్టుల ఊసే లేదు. ప్లాంట్లలో పని చేసే సిబ్బందికి ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలి. ఎవరికైనా అంటువ్యాధులు ఉంటే అక్కడి నీటి ద్వారా ఇతరులకు సోకె ప్రమాదం ఉంది అందుకే వైద్య పరీక్షలు తప్పనిసరి.

**ఫిల్టర్లు మార్చకుండానే.**

మినరల్ వాటర్ ప్లాంట్లలో ప్రతి 10 వేల లీటర్ల నీటికి ఒకసారి ఫిల్టర్లు మార్చాలి. యాజమాన్యాలు మాత్రం నెలల తరబడి వీటిని మార్చకుండానే నీటిని సరఫరా చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో బోరు నీరే నేరుగా వినియోగదారులకు అందిస్తున్నారు. ఫిల్టర్లు మార్చకపోవడంతో బ్యాక్టీరియా పెరగటం, నారు వంటివి పేరుకుపోయి ఆ నీరు తాగిన వారు అనారోగ్యం పాలవుతున్నారు.

# హత్య కేసుల్లోని నిందుతులకు బెయిల్ కోసం ఫోర్జరీ పత్రాలు సృష్టించిన నిందుతులు అరెస్ట్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** కీలకమైన జంట హత్య కేసులోని నిందుతులకు బెయిల్ ష్యూరిటీలను కోసం ఫోర్జరీ పత్రాలు సృష్టించిన నలుగురు నిందుతులను ఖమ్మం టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. నేలకొండపల్లి మండలంలో గత ఏడాది డిసెంబర్ నెలలో జరిగిన వృద్ధ దంపతుల హత్యల కేసులో అరెస్ట్ అయి జైల్లో వున్న నిందుతులకు బెయిల్ ఇప్పించేందుకు నేరపూరిత కుట్రలో భాగంగా ఉప్పలచలక పంచాయతీ సెక్రటరీ సంబంధించిన సంతకాన్ని అలాగే పంచాయతీ కార్యాలయం యొక్క ముద్రను ఫోర్జరీ చేసిన నకిలీ ఆస్తి వాల్యుయేషన్ ఫోర్జరీ ష్యూరిటీలను తయారు చేసి న్యాయస్థానం సమర్పించి తద్వారా గౌరవనీయ న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించారని తెలిపారు. జైల్లో వున్న నిందుతులతో పాటు నలుగురు నిందుతులైన భనోత్ భరత్ (వ్యవసాయం) నూనవత్ రవి (వ్యవసాయం) షేక్. లతీఫ్ (న్యాయవాది) పోట్లపల్లి సురేష్ (స్టాంపుల తయారీ) లను ఉప్పలచలక పంచాయతీ సెక్రటరీ వంకుడోత్ రవితేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందుతులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# కార్పొరేట్ విద్యను అందిస్తున్న ఇర్షాద్ సేవలు అభినందనీయం

## గ్లోబల్ రెయిన్ బో స్కూల్ స్టూడెంట్స్ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి


## గ్లోబల్ రెయిన్ బో గ్లోబల్ ఉత్సవ్ వార్షికోత్సవ సభలో డాక్టర్ కూరపాటి ప్రదీప్





**కూసుమంచి, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :** క్రమశిక్షణకు మారు పేరు గ్లోబల్ రెయిన్ బో పాఠశాల అని, ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో గల గ్లోబల్ రెయిన్ బో పాఠశాల గ్లోబల్ ఉత్సవ్ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆనాడు వీధి దీపాల క్రింద కూర్చుని చదివి భారత రాజ్యాంగ నిర్మాత అయినారని, వీధిదీపాల క్రింద కూర్చుని చదివే స్థితి నుంచి వెలుతురుని పంచే ఎల్ ఈ డి కాంతిలో మన పిల్లలు చదువుకుంటూ ఉన్న పరిస్థితిని. మనం చూస్తున్నాం అని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను, సైకిల్ పై పేపర్ వేసిన దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకుని విద్యలో ముందుకు సాగాలని డాక్టర్ కూరపాటి ప్రదీప్ ఉద్ఘాటించారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి , పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.. చదువుతో పాటు క్రీడలలో విద్యార్థులు భాగస్వామ్యం అయినపుడే శరీర సౌష్టవంతో పాటు ఆరోగ్యానికి ఈ క్రీడలు ఎంతో దోహద పడతాయని ఆయన అన్నారు. క్రీడాకారులు ఎక్కడా కూడా ఆత్మహత్యలకు పాల్పడిన దాఖలాలు లేవని, విద్యతో పాటు స్పోర్ట్స్ తప్పనిసరి అని ఆయన వ్యాఖ్యానించారు. కూసుమంచిలో మెట్రోపాలిటన్ నగరాలలో అందుబాటులో వున్న కార్పొరేట్ విద్యను ఇక్కడ అందిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ ఇర్షాద్ సేవలు అభినందనీయమన్నారు. గ్లోబల్ రెయిన్ బో స్కూల్ విద్యార్థులు భవిష్యత్లో ఉన్నత శిఖరాలను అధిరోహించి తాను విద్యను అభ్యసించిన స్కూల్ గ్లోబల్ రెయిన్ బో అని గర్వంగా చెప్పుకోవాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థికి గెలుపు తథ్యమని, కొన్ని సందర్భాల్లో మలుపులు ఉంటాయని ఆ మలుపు కూడా గెలుపుకు పునాది కావాలని ఆయన అన్నారు..కూసుమంచి నా ఊరేనని నా తండ్రి ఇక్కడే జన్మించారని ఆయన తన స్వగ్రామాన్ని గుర్తు చేశారు. తల్లితండ్రులు ఇంటర్ విద్యలో తమ పిల్లలకు నచ్చిన కోర్స్ ని నచ్చిన క్రీడలలో వారికే ప్రాధ్యాన్యత ఇవ్వాలని, వారి విద్యా ఇష్టాలకు అడ్డు చెప్పవద్దని ఆయన అన్నారు. విద్యనభ్యసించే స్టూడెంట్స్ భవిష్యత్లో తమ భవితవ్యాన్ని నిర్దేశించుకుని వారి కుటుంబంతో పాటు సమాజానికి తోడ్పాటును అందించే కృషి చేయాలని సూచించారు. కూసుమంచి 1000 మంది విద్యార్థుల సంఖ్యకు పైగా, గరిష్ఠ ఉత్తీర్ణత ఫలితాలు హర్షణీయమన్నారు. ఇంతమంది విద్యార్థులకు క్రమశిక్షణతో చదువు చెప్పడం ఆశామాషి కాదని, నాణ్యతతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయిలచేత స్కూల్ ని నిర్వహించడం కూడా కత్తిమీద సాములాంటిదేనని ఆయన అన్నారు.. తాను చిన్న పిల్లల వైద్యుడిని కాబట్టి చిన్నారుల మైండ్ సెట్, సైకాలాజీ తనకు తెలుసునని పిల్లల మనస్తత్వానికి తగినట్లుగా పేరెంట్స్ వ్యవహరించినప్పుడే మిశ్రమ ఫలితాలు వస్తాయని అన్నారు. ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులు వారి జీతం కోసం పని చేయడం లేదని నెలకు జీవితాలు అందించేందుకు శ్రమిస్తున్నారని ఆయన అన్నారు.. ఇక్కడ నెలకు విద్యను బోధించే ఉపాధ్యాయులకు డిగ్రీలు ఉన్నాయి.. హైదరాబాద్, ఖమ్మం వేరే ప్రాంతాల స్కూల్ లకు విద్యా సేవలను అందించవచ్చు కానీ, గ్లోబల్ రెయిన్ బో పాఠశాల యాజమాన్యం విద్యా వ్యవస్థ నిబద్ధతను చూసి యాజమాన్యంతో తాము కూడా విద్యా బోధనలో విశేష సేవలు అందిస్తాం అంటూ ఇక్కడే వారి సేవలను అందించడం మాటల్లో చెప్పలేనిదన్నారు. పిల్లల తల్లిదండ్రులే మొదటి గురువులు అని పేర్కొన్నారు పిల్లల ఆలన పాలనతో పాటు వారికి విద్యాబుద్ధులు నేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే క్రమంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు.. జీవితంలో స్థిరపడాలంటే నాలుగు స్తంభాలు ఉన్నాయని ఆనందం,ఆరోగ్యం, ఆర్థికం, అభిమానం అని ఇవినాలుగు సంపాదించినప్పుడే సమాజంలో గౌరవంతో పాటు సముచిత ప్రాధాన్యత దక్కుతుందని ఆయన అన్నారు... ఇక్కడ విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించి తమ సంతకమే సెలబ్రిటీ ఆటోగ్రాఫ్ గా మారాలని ఆ దిశగా నేటి విద్యార్థులు రేపటి భావిభారత ప్రయోజకులుగా తీర్చిదిద్దబడాలని అన్నారు. డబ్బు వెనక మీరు పరిగెత్త వద్దని, ఏదైతే మీరు లక్ష్యాలు ఎంచుకున్నారో.. ఆ లక్ష్యాలకు చేరువైనప్పుడే ఆడబ్బే మీవెంట పరుగులు తీస్తుందని ఆయన అన్నారు. కుళ్ళు కుతంత్రాల వ్యవస్థకు చరమీయతం పాడేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఇప్పటినుంచే లోక జ్ఞాన పాటలు బోధించాలని ఆయన సూచించారు.. తాను చదువుకునే రోజుల్లో తనకు కులం గురించి తెలియదని, తన కులం ఏంటో తెలియకుండానే నా విద్యాభ్యాసాన్ని పూర్తి చేశానని, కుల మతాలకు అతీతమైన సమాజంలో తాను పెరిగానని...అదేవిధంగా ఈ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు మతసామరస్యం వెల్లి విరిసే విధంగా తోడ్పాటు అందిస్తే ఆరోగ్యవంతం మైన సమాజాన్ని నిర్మించ వచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ పాఠశాలలో అన్ని మతాలకు చెందిన సాంస్కృతిక కార్యక్రమాల నృత్యాలను రూపొందిస్తూ చిన్నారుల వేషధారణలు చూస్తుంటే భారతదేశం గర్వించేలా ఇక్కడ కార్యక్రమాలు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి అతిషయోక్తి లేదని తాను ప్రత్యక్షంగా చూసిన భావోద్వేగాన్ని మీతో పంచుకుంటున్నాని ఆయన అన్నారు. పాఠశాల యజమాని ముస్లిం అని, తన తన ప్రియ మిత్రుడు జర్నలిస్ట్ ఖదీర్ కూడా ముస్లిమేనని, కుల మతాలకు అతీతంగా ఈ సమాజంలో మెలిగినప్పుడే ఆరోగ్యకరమైన సమాజం డెవలప్ అవుతుందని ఆయన అభివర్ణించారు. ప్రస్తుత సమాజంలో మీ పిల్లలు ఎదిగి ఉన్నత స్థాయిలో నిలిచి పలువురికి తోడ్పాటు అందించినప్పుడు వచ్చే కిక్కు మరేందులోనూ రాదని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న కూసుమంచి మండల కేంద్రంలో ఇంతటి ఖ్యాతి కలిగిన గ్లోబల్ రెయిన్ బో విద్యా సంస్థ సేవలు కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలకు దీటుగా ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అధ్యాపకులకు ఆయా విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు చేసిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. తొలుత ఎల్ కేజీ, యూకేజీ, ఫస్ట్, సెకండ్ క్లాస్ చిన్నారుల నృత్యాలు ఆద్యాంతం ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల యాజమాన్యం ఇర్షాద్ ఆద్వర్యంలో జరిగిన వార్షికోత్సవ సభలో జిల్లా ట్రెస్మా అధ్యక్షులు జి.కాంతారావు, ట్రెస్మా రాష్ట్ర నాయకులు కే.శశిధర్ రెడ్డి,రామచంద్రయ్య , జిల్లా కోశాధికారి నాసరయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ రెడ్డి , పాలేరు డివిజన్ ప్రెసిడెంట్ బి.శివకృష్ణ, పాలేరు డివిజన్ సెక్రటరీ బి.శ్రీనివాస్, ఖమ్మం నగర కార్యదర్శి శ్రీకాంత్ , నగర కోశాధికారి సూరిబాబు, జేవిఆర్ కాలేజీ ఫౌండర్ ప్రెసిడెంట్ రమేశ్ లతో పాటు గ్లోబల్ రెయిన్ బో స్కూల్స్ ఇంచార్జ్ జాహ్నవి, పాపారావు , నరేంద్ర వర్మ, అకాడమీక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ , గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ సయ్యద్ ఖదీర్ లకు శాలువాలతో ఘన%శీ%గా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు టి.యూ.జె. ఎఫ్ నాయకులు దువ్వాసాగర్ మాధవ్ చౌదరి, జానీ పాషా , యాకేష్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి లో దివంగత నేత భారత ఉప ప్రధాని గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు రాజకీయవేత్త సంఘసంస్కర్త అణగారిన వర్గాల ఆశా కిరణం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు. రతదేశంలో అణగారిన వర్గాలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా కిరణం లాగా ఎన్నో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప రాజకీయ వేత్త సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధుడు 40 ఏళ్ల సుదీర్ఘ మంత్రి వర్గంలో పనిచేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్,కార్పొరేటర్ మలీదు వేంకటేశ్వరరావు,మండడపు లక్ష్మీ మనోహర్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నగర ఓబీసీ, ఐ ఎన్ టి యు సి , మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, సరాల సరేష్, షేక్ అబ్బాస్ భేగ్, లింగాల రవి కుమార్, సంపటం నరసింహారావు, కాళంగి కనకరాజు, నూకారపు వేంకటేశ్వరరావు, పర్వత శ్రీనివాస్,బండి నాగేశ్వరరావు, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,తూములూరి లక్ష్మీ నరసింహారావు, షేక్ రజీ భాయ్, నాళం సతీష్,ప్రతిభారెడ్డి, చంద్రిక, భవాని, జ్యోతి, లక్ష్మీ, బెజ్జం గంగాధర్, భూక్యా సురేష్ నాయక్,జాని, గుడిపూడి వేంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

### విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసా

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా లో ఓల్టేజ్ నివారణకోసం,అధిక లోడ్ ను తట్టుకునేందుకు మరియు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు 33/11%ఖు% గవర్నమెంట్ హాస్పిటల్ నందు 5 ఎం వి ఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్ఫార్మర్ స్థానంలో 8 ఎంవిఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్ఫార్మర్ నుశనివారం అమర్చి వినియోగదారులకు అందుబాటులోనికి తేవడం జరిగినది. ఈ కార్యక్రమం లో శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వారు , బాబు రావు,డి ఈ %ువఎష్ట్రశ్రీ%బీ రామా రావు,డి ఈ భద్రు పవార్,డి ఈబీ యాదగిరి, ఏడిఇ బీ రమేష్, ఏడిఈబీ వెంకన్న,ఏ ఇబీ భోజ్యా ,ఏ ఇబీ మరియు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

